# మాధవి

రంధి సోమరాజు

మాధవి కప్పుడు పదిహేనేళ్లు. ఆ వయసులో ఆమెకు పెళ్ళి స్థిరపడింది. ఇంత చక్కని సంబంధం, అసలు ఎవ్వరికీ అంత త్వరలో కుదిరి వుండదు. అలా అన్నీ కలసి వచ్చాయి

ఆ తండ్రి ఎంతో సంతోషించాడు. ఆ తల్లి ఎదలో ఒకటే ఆనందం. ఆ చిట్టి చెల్లాయి కేమిటో ఆ సరదా...నిండా పదేళ్లు లేవు ఇటు తిరుగుతుంది, అటు తిరుగుతుంది. గభాలున అక్కజడ పుచ్చుకొని గట్టిగాలాగి పక పక నవ్వుతుంది. ఈ పొరుగింటి పిల్ల మరీను, ఆ పిల్ల ఒకటే తరగని సరాగాలు! అబ్బ, ఈ ముత్తైదువ బుగ్గమీద ఎలా పొడిచింది! ఏమిటో అందరూ ఒకటే నవ్వులు. ఇంటి నిండా బంధువులు. అవేవో గుసగుసలు .... వినబడీ వినబడని ముచ్చట్లు .... కనబడీ కనబడని సైగలు. ఈ గాజుల చప్పుళ్ళు. ఆ కొత్త చీరల రవరవలు అందరూ అచ్చరలు, చూస్తేనే కన్ను చెదరగొట్టే సోయగపు బొమ్మలు! అందరికీ పెళ్ళంటే ఎంత సరదా...పెళ్ళి! ఓహో.... దాని గుండెల్లోకి వెళ్ళి ఆమె కూర్చుంది!

వెల్లవేసిన గోడలు, ముగ్గులు తీర్చిన గచ్చులు, పసుపుకుంకుముల గుమ్మాలు వేయి విద్యుద్దీపముల కాంతులు ...చెమ్మచెక్క చేరదేసి మొగ్గగా మారిపోయాయి. అందరి తలల్లో మల్లెమొగ్గలు పెళ్ళినవ్వులు నవ్వుతున్నాయి, మాధవి గుండెలో పెళ్ళి కుమారుడు మనసార నవ్వుతున్నాడు. ఆమె తలపై ఎవ్వరో ముద్దుపెట్టుకుంటున్నారు. ఈ మామిడి తోరణాలు, ఈ పచ్చని కొబ్బరాకులు, ఈ కొత్తతాటి ఆకుల సువాసనలు, ఆచాందినీ, ఆ పూల మంటపము అన్నీ అన్నీ ఆమెకోసం వేయి కన్నులతో ఎదురు చూస్తున్నాయి. మాధవి మనసు మధుమాసమయింది. ఆమె కన్నులలో రతిదేవి తేజస్సు జ్వలిస్తోంది. ఆమె శరీరాన కొనసాగిన యవ్వనం విరహ విరహానల మయింది.

ఎంత దిగ్విజయంగా జరిగింది ఆ పెళ్ళి! పెళ్ళికొడుకు మంగళసూత్రం కడుతూండగా మాధవి పులకించిపోయింది. ఆమె తనలోని సర్వస్వాన్ని అతనిపాదాల ముందు ఉంచుతూన్నట్టు మరింత భూమిలోకి వంగిపోయింది.

అందరూ శుభం అన్నారు. దీవించారు. ఈడు జోడు చక్కగా కుదిరిందన్నారు.

నటుడు తనవేషాన్ని విప్పిపారేసి, తన అసలుజీవితంలోనికి అడుగు పెడుతూన్నట్టు తెల్లవారింది. ఆ రాత్రి మాధవికి నిద్రపట్టలేదు. తనభర్తను కళ్ళార చూసుకొనే ఆ సుదినంకోసం ఆరాత్రి రాత్రంతా తపించిపోయింది. "ఎందుకమ్మా అంత తొందర. కాస్త ఓపికపట్టు. గంటపడితేబడి చూసుకోవచ్చులే...." అంటూ మాధవిమనసు ఆమె ముక్కు పుచ్చుకొని ఊపింది. మాధవి ఆ మనసును కొట్టబోయింది. అది దొరికి తేగా....... రిపాపోతూ పారిపోతూ, ఆ

న్నారే మనసు చిద్విలాసంగా నవ్వింది।

మాధవి అప్పుడే ఆ పెళ్లికొడుకుగారి దైనందిన చర్యలు గురించిన ఊహలతో మునిగి పోయింది. అదేమిటో ఆ పెళ్లి కొడుకు నిద్ర లేచాడన్నమాట — ఆమె చెవిని పడింది ఆమెలో ఎవ్వరో మేలుకొన్నట్లే అయింది. పెళ్లికొడుకు హాయిగా టిఫిను చేస్తున్నాడన్నారెవరో ఆమె కడుపు నిండి పోయింది, ఇంతలో ఇలాంటి మాట వినవలసి వస్తుందనుకో లేదు. 'పెళ్లి కొడుకు తండ్రితో ఘర్షణ పడుతున్నాడట' ఎవరో ఆ మూల అనుకొంటున్నారు. మాధవి గుండె ఎందుకో తెలియక పోయినా బితుకు బితుకుమంది ఆమె కొక్షణం ఏమీ తోచ లేదు ఇంతలో శూలంలా మరో మాట వినబడి ఆమె మనసును కలచి వేచింది. 'చూశావా.... ఆ పిల్లతో పెళ్లి కొడుకెలా గుసగుసలాడుతున్నాడో..' మాధవి గుండెలో చిల్లని మృత్యుప్రవాహంలాంటి ప్రవాహ మేదో ప్రవహించింది- ఆమె మొగంలో వెలిగే తేజస్సు నెవ్వరో వ్రేళ్ళతో త్రవ్వివేసినట్లు ఆమె వాలిపోయింది ఇంతలో చెల్లి గబ గబా పరుగెత్తుక వచ్చి, "చూడవే అమ్మా సిగ్గు లేకుండా బావ ఎలా ముద్దెట్టుకున్నాడో ......" అంటూ అమ్మ ఒడిలో మొగం దాచుకుంది. ఈ మాట వినగానే మాధవి కెందుకనో ఎక్కడలేని ఆనందమయింది. చెల్లిని గట్టిగా కౌగలించుకుంది. "ఎక్కడే నిన్ను బావ ముద్దెట్టుకున్నాడే" అంటూ ఆ బుగ్గమీద తనూ గట్టిగా చుంబించింది. అప్పుడు మాధవి గుండెలలో ఏమిటో ఆనందం.... ఆనందం ఆమెగా మారిపోయినట్లుం దేమిటి?

చిత్రంగా ఆ తరువాత పెళ్ళికొడుకు సంగతే వినబడలేదు. అందరూ అతన్ని మరచిపోయారు. ఎవ్వరూ అతన్ని గురించి మాట్లాడుకోడం లేదు. మాధవి తన్నులలో విరుకోపం చిందులు తొక్కింది. కాని తను, ఏ విధంగా అతని గురించి ఎవరినైనా అడిగి తెలుసుకోగలదు? అబ్బ ఈ సిగ్గును తనలోంచి ఎట్లా తరిమి వేయడం? అది లతలా తనను అల్లుకొని పోతుంది...."

ఇంతలో, "పెళ్ళికొడుకు ఎక్కడ బాబూ" అన్న మాటలు మాధవి ప్రక్కనుంచే సాగిపోయాయి. వెంటనే సుతారపు వెన్నెల లాంటి పిల్లి "మీ ఆయనను ఎక్కడ దాచేశావమ్మా .... ఎక్కడా కనిపించడం లేదట అంది. మాధవి మరింత సిగ్గుపడి పోయింది. ఆమె సిగ్గుల మాధుర్యమయింది.

ఒక గంట గడచింది, రెండు గంటలు గడిచాయి. ఎక్కడ చూసినా పెళ్ళికొడుకు గురించిన మాటలే వినిపిస్తున్నాయి. ఎక్కడకు వెళ్ళి ఉంటాడు చెప్మా భోజనాల వేళయింది. ఇంకా రాలేదు. స్నేహితు లందరూ ఇక్కడే ఉన్నారట. ఒంటరిగా ఎక్కడకు వెళ్తాడు. ఈ వూళ్ళో ఎవ్వరైన తెలిసిన వాళ్ళున్నారేమో...." ఇలా రకరకాలుగా మాటలు వినిపిస్తున్నాయి.

మాధవి రకరకాలుగా ఊహిస్తుంది. కాని ఆ ఊహల్లో ఏ ఒక్కటీ సరియైన సమాధానాన్ని పొందడంలేదు. అన్నింటికీ సున్నా మార్కులే వస్తున్నాయి. అబ్బ .... ఎన్ని సున్నాలు; ఒక్కసారి ఈ ప్రపంచంలో వున్న గాలి నంతటినీ తోడివేసినట్లు భయంకరమైన నిశ్శబ్దం ఆ ఇంటిని చుట్టుకొంది.

అందరూ అటు చూస్తారు. ఇటు చూస్తారు. ఎక్కడెక్కడికో తిరిగివస్తారు. కాని అతను కనిపించడు. అతని సవ్వడి వినిపించదు.

ఏమిటిలా జరిగింది? ఎందుకిలా జరిగింది? అందరి మొగాల్లో ఇవే ప్రశ్నలు. ఎక్కడికి వెళ్ళివుంటాడు? ఎందుకు వెళ్ళి వుంటాడు? అందరి గుండెల్లో ఇవే శంకలు

అప్పుడే పెళ్ళికి వచ్చిన స్త్రీలలో చిన్న కలకలం రేగింది వచ్చిన ఆడవాళ్ళంతా వచ్చినట్టే వున్నారా లేదో అని ఆ స్త్రీలు పరి

ంచుకుంటున్నారు ఈ పరీక్షలలో గుండెల్ని హించివేసే తగవులు ఎన్ని తలఎత్తాయో లా చెప్పగలం? ఆమె ఏది .... అంటే. ఆమెకు జీవితం ఏది.... అయినా పరీక్ష ఆగలేదు అక్కడకు వచ్చిన యువతులందరూ, అతనితో లేచిపోడానికే ద్ధపడినట్టు. ఆ యువతు లందరూ తల శారు! ఓహో! మానవ నైజం! మగవారి ఒండెలు తమతమ భార్యలను సడీ చప్పుడు కుండ వెదకడానికి ప్రయత్నించాయి ద్రంగా తమ భార్యలు ఉన్నారని తెలియ గానే. 'ఎవరయ్యా ఆ ముండ....' అంటూ మగవాళ్ళయ్యారు కాని నిజానికి ఆ పెళ్ళికి చ్చిన స్త్రీలంతా అక్కడే ఉన్నారు.

'అతను ఎక్కడికి వెళ్ళినట్టు' తల పగల గొట్టుకున్నా అతని జాడ తెలిసి రావడంలేదు

సాయంకాల మయింది. అక్కడ ఉన్న వారి గుండెల్లో భయం కొండంత పెరిగింది. మాధవి సొమ్మసిలి పడిపోయింది చెల్లి, లత అక్కడదగ్గరే దిగులుగా కూర్చుంది ఇంతలో ఆమూల గదిలో ఏడుస్తూన్న తల్లి కంఠం కత్తిమొనలా మాధవి గుండెలను చీల్చింది. మాధవి కళ్ళలో నీళ్ళు నిలిచాయి. మాధవి మెదడులో అయోమయావస్థ రక్తపు పోటు వచ్చినట్టు విలవిలలాడి పోయింది.

పెళ్ళికి వచ్చిన వాళ్ళలో చాలా మంది ఏవేవో సాకులుచెప్పి ఇళ్ళకు చల్లగా జారు కోడానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు చెప్ప కుండానే వెళ్ళిపోయారు. కొందరు పెళ్ళి కుమారుని గుణగణాలు గొప్పగా వర్ణించారు. కొందరతన్ని తెగ తిట్టిపోశారు. కాని ఎక్కువమంది మంచివాడనే అంటున్నారు. కొందరు పెళ్ళికొడుకుతండ్రిని గట్టిగా నిల దీశారు 'మీవాడికి ఎప్పుడైనా మతిచలించడ మంటూ ఉందా ఏం?' అన్నారు, ఆ తండ్రి గుండె బాదుకున్నాడు. అలాంటిది మా ఇంటా వంటా లేదన్నాడు. ఏమిటో ఏమీ తెలియకుండా ఉంది.... బి. ఏ. ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు వాడిమీద ఎన్ని ఆశలు పెట్టు కున్నానో ఏమిచెప్పను. ఈ ముసలితనంలో వాడుతప్ప నా కింకెవ్వరు దిక్కు...., వాడిని చూసుకొనే బతుకుతున్నాను అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

మాధవితండ్రి శేషయ్యగుండె కుతకుత లాడిపోయింది అతనిలో దుఃఖమూ కోపమూ పెరిగిపోయాయి.

'ఇంత అన్యాయం ఎక్కడా జరగదు. ఇంత మోసం ఎక్కడా వుండదు' అంటూ గట్టిగా రోదించాడు. 'నా కూతురు గొంతుక బండ కత్తితో కోసేశారు శ్రీ రామచంద్ర మూర్తీ....నేనేంపాపం చేశాను తండ్రీ...." అంటూ విలవిల కొట్టుకున్నాడు.

'ఇలా ఎందుకు జరిగిందో ఏమి తోచ కుండా వుంది. నన్ను మన్నించండి బావ గారూ.... అమ్మాయిని నేను యింటికి తీసు కొని వెళ్తాను నా కన్నకూతురులా చూసు కుంటాను నన్ను నమ్మండి.' అన్నాడు. పాపం ఆ వియ్యంకుడు.

శేషయ్య గుండెలో బాధ భగ భగ మండి పోయింది. అతను కోపంతో ఊగిపోయాడు. అతని ముక్కుపుటాలెగురుతున్నాయి. అతని కళ్ళు అన్యాయాన్ని సహించలేని ఆక్రంద నగా చూపులను విస్తరిస్తున్నాయి. 'లేదు.... లేదు.... ఇదంతా దగా.... మోసం .... నేను ఛస్తే నా కూతుర్ని మీ ఇంటికి పంపను. ఇదిగో ఈగుమ్మంమీద నిలబడి చెప్తున్నాను మీ వాడ్ని ఒక్క నెలరోజుల్లో తీసుకొచ్చి చూపిస్తారా సరేసరి. లేకపోతే ఆ మంగళసూత్రం త్రెంచి మీ మొహాన కొడతాను. ఇలా చెయ్యకపోతే నేను శేష య్యనే కాను పొండి మీ మొహాలు నాకు చూపించకండి...." అంటూ అరచాడు.

పాపం ఇహ మాధవికి ఏం మిగిలింది! దుఃఖమే ఆమె ప్రాణవల్లభుడయింది కంటికి మింటికి ఏకధారగా ఏడ్చింది రోజులు గడిచిపోతున్నాయి. వారాలు గడచి

పోతున్నాయి. సంవత్సరాలు వెళ్ళిపోతు న్నాయి. కాని అతని జాడ లేదు.

మాధవి రోజూ అతని కోసం ఎదురు చూస్తూనే ఉంది. తెల్లవారితే అతను .... సాయంకాలమైతే అతను.... ఆమె కన్ను లలో అతను.... పాపం! ఏ పిట్టలూ అతని జాడ ఆమె చెవిని వేయలేదు ఏ మబ్బు తునకా అతన్ని చూసినట్టు కలకల లాడ లేదు. వెన్నెలలో అతని కోసం చూసింది చీకటిలో అతని కోసం వెదికింది. ఆకసంలో ఉన్న చుక్క చుక్కనూ ప్రార్థించింది.

ఏవ్యక్తి మొగం కనిపించినా, అతడేమో అని భ్రమపడింది. ఎక్కడ పదిమంది నిలచినా అతను అక్కడే ఉన్నాడేమోనని ఆశపడింది. ఆ చెట్టుక్రింద ఓ కుర్ర సాధూ విశ్రమించి ఉన్నాడంటే పరుగు పరుగున వెళ్ళింది. కాని అతను ఏడీ ....

గబాలున అతను వచ్చి తన కనులు మూసినట్లు ఓ క్షణం మురిసిపోతూంది. ఒక అర్ధరాత్రి అతను తన గదిలో ప్రవేశించి నట్లు తీయని ఊహలో కరిగిపోతుంది అతను వస్తాడు .... అతను వస్తాడు .... అని లక్షసార్లు జపించింది. తను ఏ పాపమూ చేయలేదని తన కెందుకీ శిక్ష అని దేవి పాదాలపై పడింది.

ఇరుగమ్మ పొరుగమ్మలు వస్తున్నారు. ఏమేమో అంటున్నారు. కొందరు నిరాశను పెంచుతున్నారు. 'ఎన్నాళ్ళు ఇలా ఉంటా వమ్మా.... అయ్యో తల్లీ .... భర్త ఉండీ లేనిదానవై పోయావు .... నీ కష్టం ఏ ఆడ పిల్లకూ ఈ భూమ్మీద వచ్చి ఉండదు. అయ్యో....' అని కళ్ళు ఒత్తుకుంటున్నారు. మాధవి నోటిలో గుడ్డ కుక్కుకొని గుండె పగిలిపోయేలా ఏడుస్తుంది. వాళ్ళు వెళ్ళి పోతారు. మాధవి గుండెల్లో కుళ్ళి కుళ్ళి దుఃఖిస్తుంది.

రోజులు మారిపోతున్నాయి. కాని మాధవి మారడం లేదు. ఆ చెల్లి, లత ఎదిగి పున్నమి వెన్నెలలా మారుతోంది కాని మాధవి మరింత మరింత చీకటి అట్టడుగుకు త్రొక్కి వేయబడుతోంది ఆమె తలిదండ్రులు ఆనాటి కానాటికి కరినచిత్తులౌతున్నారు. కాని ఆమె ఏనాటికీ తలఎత్తలేని మెత్తనిదై పోతోంది. ఆమె బాధ విశ్వమంతా వ్యాపిస్తోంది

ఆ తండ్రి తన పట్టు విడిచిపెట్టకుండా ఆ వియ్యంకుడి దగ్గరకు వెళ్ళి ఆ పెళ్ళి తెగ తెంపులు చేసివేశాడు ఆనాటినుండీ మాధవిని ఓ యింటిదాన్ని చేసి ఆమెను వదలించు కుంటేనేగాని వీలులేదని అతని గుండెలో రభస ఎక్కువై పోతోంది

దీనితో అతనికి మాధవిమీద చిరాకు రోజు రోజుకూ హెచ్చిపోతోంది. మనిషి, తాను ఏ పనైతే చేయలేకపోతాడో, ఆ పనంటే అతను అపరిమితమైన అసహ్యపడతాడు. రుద్రుడౌతాడు. మండిపడతాడు. శేషయ్య మాధవికి పెళ్ళిచేయ తలపెట్టాడు తలపెట్టన మేమిటి చేశాడు, కాని అది స్థిరంకాలేదు. తిరిగి ఆమెకు పెళ్ళిచేయాలి. ఇది తలచుకో డానికే భయంకరంగా ఉంది. దీనితో అతని తల దిమ్మెత్తిపోయింది. మాధవి అంటే, ఆమె వ్యవహారమంటే. అతని తల రాయి అయిపోతోంది.

ఇహ ఇలాకాదనుకొని శేషయ్య ఓ ముసలివానికి మాధవినిచ్చిపెళ్ళిచేసెయ్యాలని నిర్ణయించాడు. అతను మాధవిని చూస్తేకాని పెళ్ళిచేసుకోవడం అంత భావ్యంగా ఉండ దన్నాడు. సరే అన్నాడు శేషయ్య

తల్లితో మాధవికి ఎంతో నచ్చ జెప్పిం చాడు. ఆమె నయాన భయాన నచ్చజెప్ప ప్రయత్నించింది. మాధవి వంచిన తల ఎత్తలేదు. చెల్లెలు లత 'కాదనకు అక్కా!' అంది. మాధవి దిక్కులేని పక్షి అయింది, అమ్మవేపు చూసింది చెల్లి వేపు చూసింది, తండ్రివైపు చూసింది. గుండె చెరువుగా 'నన్ను ఇలా బ్రతకనియ్యి నాన్నా ...' అని బావురుమంది. ఆ తండ్రిగారి

కోపం మిన్నుముట్టింది. ఫెళ్లున మాధవి వెంప మీద ఒక్కటి చరిచాడు. అతని వ్రేళ్లు అతన్ని భయపెట్టాయి. 'అమ్మా!' అంటూ మాధవి భూమిపైకి వాలిపోయింది. తల్లి దగ్గరకు రాలేదు. చెల్లి వచ్చి, కన్నీటితో ఆదుకోలేదు. ప్రేమ ఆ సమీపాన నిలచిలేదు. జాలి ఆ చుట్టుపట్ల కనుచూపు మేరలో లేదు— లేదు హృదయమే ఆ సమీపాన. "నా మాట వింటావా? వినవా?" అంటూ రౌద్రంగా అరచాడు తండ్రి. మాధవి పెదవి విడివడ లేదు. మాధవి దిక్కులేని దానిలా ఆ తండ్రివేపు చూసింది. ఈ లోగా పెళ్లికొడుకే జాలిపడ్డాడు. "ఈ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకోలేనండీ...." అంటూ వెళ్లిపోయాడు.

తండ్రి గుండె భగ భగ మండిపోయింది. తల్లి ఒకటే ఏడుపు. "మమ్మల్ని చంపడానికి పుట్టింది. మమ్మల్ని కాల్చుక తింటోంది. నారాయణమూర్తీ! ఈ శనిది మా కెక్కడ దాపురించింది తండ్రీ...." అంది

ఆ రోజున ఆ తల్లీ, తండ్రీ లతను చూసి కన్నీరు పెట్టుకున్నారు. మాధవి కనిపిస్తే చాలు. శత్రువును చూసినట్టు అసహ్యించుకున్నారు.

"ఆ అత్తారింట్లో పారేసిరండీ .... పీడ విరగడౌతుంది. ఆ మొగుడే కావాలంటూంది గా! ఎలా ఛస్తే అలా ఛస్తుంది. అక్కడ విడిచేసిరండి." అంటూ తల్లి గట్టిగా అరచింది.

శేషయ్య. "ఇప్పుడదెలా కుదురుతుంది. అన్నీ తెగతెంపులు చేసుకున్నాక దీన్నింక మనమే భరించాలి." అన్నాడు.

"ఎలాగో నచ్చజెప్పి, కావలిస్తే వాళ్ళ కిట్నం వాళ్ళకు పారేసి, దాన్ని వాళ్ళ కప్పజెప్పేయండి. అదిక్కడుంటే ఇహ లతకు పెళ్ళి కాదు."

భార్య ఈ మాటలతో శేషయ్యకు కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. "నీ కేమీ తెలియ దూరుకో. ఇప్పుడా మావగారు కనిపించినవారికల్లా ఏమి చెప్తున్నాడో నీకు తెలియదు. ఆ పిల్లను పెళ్ళిచేసుకున్నాం, బంగారంలాంటికొడుకును పోగొట్టుకున్నాం. ఆ పిల్ల ఎక్కడ వుంటే అక్కడేవుంటుంది శని! మా కొంపలో కాలు పెట్టకముందే అది మా కొంప కూల్చింది. అసలు వాళ్ళ వంశమే అంత. వాళ్ళెక్కడ వుంటే, అక్కడివాళ్ళంతా సర్వనాశన మవుతారు. అని ఏమిటేమిటో కూస్తున్నాడట. నీకేమీ తెలియదు. ముందు కెళ్ళితే నుయ్యి. వెనక్కివెళ్తే గొయ్యిలా ఉంది మన బ్రతుకు" అన్నాడు.

ఈ మాటలన్నీ మాధవి వింటూనేఉంది. ఆమె ఆ చివరి గదిలో బిక్కచచ్చిపోయి కూర్చుంది. ఆమె గుండెలు బితుకు బితుకుమంటున్నాయి. తల్లి అటువచ్చి మాధవి మొగం చూడలేదు. లత ఆ ప్రక్కకే రాలేదు.

ఒంటరిగా మాధవి కుమిలి కుమిలి ఏడ్చింది. తన బ్రతుకు ఇలా కాలిపోయిందని తల నేలకేసి కొట్టుకుంది కాని ఆమెను చూసే వారెవ్వరు? ఆమెను ఓదార్చే ఎవ్వరు?

ఆనాటి నుంచీ ఆమెలో జడత్వం పూర్తిగా అల్లుకొని పోయింది. ఆమె యంత్రంలా ఇంటి పనులు చేసికొని పోతోంది అయ్యో! ఇట్లా చిక్కి పోయావేం తల్లీ అని ఆమెను అడిగేవారు లేరు. ఏమి తిన్నావు....ఎక్కడ పడుకున్నావు అని పరామర్శించేవారు లేరు. ఆమె మాసిపోయిన చిరుగుల చీర కడుతోంది. కళ్ళ క్రింద ఏర్పడుతూన్న నల్లని చారికలు చూసి భగవంతుడికి దయ కలుగుతోంది అనుకుంది. పాపం ఆ చేతులు బండబారి పోయాయి. సిగముడి తప్ప ఆమె తల దువ్వడం మానేసింది. ఇహ ఆమెలో ఏమి ఉంది? ఏమీ మిగిలిలేదు. పాపం ఆమె శిథిలమైన గుండెతో శిథిలమైనశిల్పంలాపడిఉంది.

కలకలలాడే పూలు కనిపించినప్పుడు ఆమె

కళ్ళు ఆశగా అటు చూడబోతాయి ఆలు మగలు కలసి మెలసి అలా వీధిని వెళ్తూ ఉంటే, ఆమె గుండె అటు పిచ్చిగా పరుగెత్త బోతుంది. ఎవరైనా పిల్లలు ఇంటికి వస్తే వాళ్ళవేపు ఆమె చేతులు ముందుకు సాగ బోతాయి కాని ఆమె ఏమీచేయలేదు. ఏ ఆనం దాన్నీ అనుభవించలేదు పాపమామె మెల్ల మెల్లగా తనలో చనిపోతోంది.

ఎలాగో లత ఈ మధ్య స్కూలు ఫైనలు ప్యాసయింది కాని శేషయ్య ఆమెను పైకి చదువ నియ్యలేదు 'ఇంతమందిని కూర్చో బెట్టి మేపడానికి నేనేం బండెద్దెను కాను. నన్ను తినేస్తున్నారు. నాకు చావైనా రాకుండా ఉంది' అని ఏమేమో కూసి లతకు అంతటితో కాలేజీ చదువు లేకుండా చేసేశాడు


దీనితో లతకు మాధవి అంటే ఎక్కడలేని అసహ్యం పుట్టుకొచ్చింది. ఈ అక్క వల్లనే తన చదువు ఆగిపోయినట్టు ఆమె తెగ బాధ పడింది అక్కను ఏ మూల చూచినా తప్పు కొని తిరగడం ప్రారంభించింది. తన షోకులు తనవేషాలలో మునిగిపోయింది ఈ పాడు కొంపలోంచి ఎప్పుడు బయట పడతానా అని రోజూ ఆలోచిస్తుంది పెళ్ళికోసం తహ తహ లాడి పోతోంది

కాని ఆమె ఎంత తొందర పడుతూవుందో అంత విచిత్రంగానూ అదేమిటో ఆమె ఆ పెళ్ళికి దూరమై పోవలసి వస్తోంది ఆమె వయస్సు పెరిగేకొద్దీ, ఆమెను పెళ్ళి చేసుకో డానికి యువకులు సిద్ధపడటంలేదు. కట్నాలు హెచ్చుగా పోయలేని శేషయ్య గోడకు చేరబడి పోవడం మినహా ఏమి చేయలేక పోతున్నాడు మాధవి మూలాన్నే ఈ యిబ్బందంతా వచ్చింది అని అతనుగుండెల్లో మండిపోతు న్నాడు. ఓసారి అతని మొగంమీదనే ఓ పెద్దమనిషి, మాధవి ఏంతప్పు చేసిందో ఏమో .. పాపం నిక్షేపంలాంటి ఆ కుర్రాడు పెళ్ళయిన మరునాడే పారిపోయాడు. మరి అమ్మాయికి చెల్లెలేకదా ఈ లత. అక్క నడ చిన నడక నడపకుండా ఉంటుందా ఏం?' అని అన్నాడు

శేషయ్య అతని ముక్కుగుద్ది రక్తం కక్కించాలనుకున్నాడు. కాని అతన్ని ఏమి చేయలేకపోయాడు. అతనికిమరి నోరుఉంది. అంచేత అతని దరిని నిలబడ లేక పోయాడు. కాని నోరు లేని మాధవి పైకి మాత్రం ఆ రోజున ఒంటికాలు మీద లేచాడు. పాపం మాధవి రెప రెప లాడిపోయింది. భయం భయంగా అతని వేపు చూసింది.

ఓ సారి, సరిగా అనవాలైనా తెలియని భర్త మొగం కళ్ళల్లో నిలి తెచ్చుకుంటూ, మాధవి హృదయవిదారకంగా 'నన్ను మీదగ్గ రకు తీసుకొనిపోరూ' అంది. గుండెలలో పొంగి పొంగి వస్తున్న దుఃఖాన్ని అణచుకోలేక పోయింది. అలాగే గోడకు చేరబడిపోయింది. అప్పుడే వీధిలో ఓబిచ్చగాడు 'అమ్మా పట్టెడన్నం పెట్టమ్మా' అంటూ అరిచాడు మాధవికెందుకనో ఆ బిచ్చగాడికి తన భర్త అన్నం పెట్టమని ఆజ్ఞాపించినట్లయింది గబగబా వెళ్ళి అతని కింత అన్నం వేయబోయింది. ఏదో తృప్తి ననుభవించ బోయింది. అప్పుడే తల్లి అటు వచ్చి, పెద్దగా అరుస్తూ, 'ఇప్పటికే ఈకొంప కూల్చింది చాలమ్మా ... ఇంకా ఏం మిగిలి వచ్చిందని దానాలు చేస్తున్నావ్' అంటూ మాధవి జుత్తు పుచ్చుకుంది. మాధవి తల క్రిందులై పోయింది. ఆమె కళ్ళూ, చేతులూ ఆ బిచ్చగాడివేపు తిరిగి ఉన్నాయి. ఆమె జుత్తు ఆ తల్లి చేతిలో ఉంది. బిచ్చగాడు, 'ఆతల్లినెందుకు తల్లీ బాధిస్తావ్ ...నాకొద్దులే తల్లీ...' అంటూ ముందుకు సాగిపోయాడు. మాధవి చేతిలోని అన్నం నేలపైకి జారి పోయింది. ఆమె ఖిన్నవదనంతో తన బ్రతు కును తలచుకొని తలచుకొని ఏడ్చింది

చివరికి ఆ పుట్టింట ఆమె బ్రతుకు దానిదాని కన్న హీనమై పోయింది ఓ రోజున చెల్లెలు తన కొత్త స్నేహితురాలు అడిగిన ప్రశ్నకు




# 38, లివరా!!

చిన్న పిల్లలకు కడుపు కొద్దిగా లావుగా కనపించటం అసహజమేమీ కాదు. అయితే మరీ విపరీతంగా లావయితే మాత్రం అది సహజమనే చెప్పాలి. ముఖ్యంగా లివర్ జబ్బుల్లోను, మాంస కృత్తులు తగినంతగా పిల్లలకు యివ్వనపుడు యిలా కడుపు లావవటం, కాళ్లు చేతులూ పుల్లల్లా సన్నబడటం జరుగుతుంది. మన ప్రాంతంలో యిలా కడుపు లావుగావుంటే అంత్రాలు కట్టటం. మంత్రాలు వేయించటం చేస్తుంటారు. లివర్ వ్యాధి ముదిరితే ప్రాణానికే ప్రమాదం వాటిల్లుతుంది. తొలిదశలో పూర్తిగా మామూలు స్థితికి తీసుకరావటానికి సరికొత్తమందులు చాలా వున్నాయి. మందులతో బాటు పత్యంకూడా చాలా అవసరం లివర్ పెరిగిన పిల్లలకు క్రొవ్వుపదార్థాలు పూర్తిగా మానివేయాలి. నెయ్యి, నూనె, పెరుగులాటివి మానటం మంచిది. చాలా మంది తల్లులు పిల్లలకు నెయ్యిలేకుండా ఆహారం యివ్వటానికి అంగీకరించరు. అయితే పిల్లల అనారోగ్యాన్ని రూపుమాపటానికి అవసరమయిన జాగ్రత్త తీసుకోవాలి. తరచుగా డాక్టరుకు చూపిస్తూ పూర్తిగా లివర్ తగ్గేవరకు మందులు వాడుకోవాలి మధ్యలో మందులు మానేస్తే తిరిగి లివర్ పెరిగే అవకాశంకూడా వుంది.

పోతే మాంస కృత్తులు తగ్గటంవల్ల కడుపు లావయితే ఆహారంలో తగినన్ని మాంసకృత్తులు యిస్తే పిల్లలు ఆరోగ్యవంతులవుతారు. పిల్లల ఆరోగ్యం విషయంలో ఎప్పుడూ అశ్రద్ధకూడదు.

---

జవాబు చెప్పకుండా ఊరుకొని ఆ మాటను స్థిరపరచింది 'మీ దాసీ రాత్రిళ్ళు కూడా ఇక్కడే ఉంటుందా' అంది ఆ స్నేహితురాలు. లత మాట్లాడలేదు. సంభాషణమార్చి ఆమెను మాటలలో పెట్టింది. మాధవి అలాగే చనిపోయింది. 'నన్ను త్వరగా తీసుకొని పో తండ్రీ' అని భగవంతుని ప్రార్థించింది ఆమె గుండెల్లోబాధ తెరలు తెరలుగా పొంగిపోయింది

లతకిప్పుడు ఇరవై ఏళ్ళు. కాని ఇంకా ఆమెకు పెళ్ళి అయ్యే మార్గం కనుపించడం లేదు. ఆమెలో నానాటికి ధైర్యం సన్నగిల్లుతోంది. అక్కలా తనూ కన్యగానే ఉండిపోవలసి వస్తుందేమోనని ఆమె బెంగ పడిపోయింది. పాతికేళ్ళకే అక్క ముసలిదానిలా మారిపోయింది. తనూ అలా అయిపోవలసి వస్తుందేమోనని హడలిపోయింది.

ఆ తల్లి, తండ్రీ లతవైపు చూసి ఒక్కసారి బావురు మన్నారు. "అమ్మా నీకు పెళ్ళి చేయలేక పోతున్నాను" అని ఆ తండ్రి

మెటికలు తిరిగిపోయాడు. 'ఇదంతా దాని మూలన్నే తల్లీ అది చావదు మనల్ని బ్రతకనివ్వదు' అని ఆయన ఆవేశపడిపోయాడు అప్పుడే మాధవి ఏదో పని మీద అటు రావలసి వచ్చింది. ఆమె భయపడుతూ భయపడుతూనే వచ్చింది. "పో ముండా.... పో ." అంటూ ఒక్క ఉదుటున ఆమె దగ్గరకు వెళ్ళి ఆమె కుత్తుక పుచ్చుకొని "చావు ...చావు" అంటూ ఆ కుత్తుక పిసికి వేయబోయాడు. 'నాన్నా...నాన్నా....' లత గట్టిగా అరచింది. అతని చేతులు విడిపోయాయి. మాధవి ఒకసారి అందరి వేపూ చూసింది. తల్లి నేలను వేసి తల కొట్టుకుంటూ ఇల్లెగిరి పోయేట్టు. లత పెళ్ళివిషమై బెంగ పెట్టుకొని ఏడ్చింది మాధవి తల తిరిగి క్రింద పడిపోయింది

ఆ రాత్రి మాధవికి నిద్ర పట్టలేదు. ఆమె కంఠాన్నెవ్వరో నొక్కి వేస్తున్నట్టు ఆమెకనిపించింది, అర్ధరాత్రి ఆమె ప్రాణం పోతున్నట్టు మూలిగింది. కాని అలా ఏమీ జరుగలేదు

ప్రొద్దుట ఆమె సూర్యుణ్ణి చూసింది. సూర్యుడిలో ఆమె భర్త పూలమాలతో నిలిచి ఉన్నట్టు ఆమె తలపోసింది. తన రెండు చేతులనూ ముందుకు చాచి, ప్రాణమే తన ప్రియుని కర్పించబోయింది. అప్పుడే తల్లి ఆ గదిలో అడుగుపెట్టి "ఏమిటి వేషాలు.... పిచ్చెక్కిందా ఏం..." అంటూ గట్టిగా ఇష్టమొచ్చినట్టు అరచింది మాధవి తల్లి వేపు దీర్ఘంగా చూసింది తల్లి ఆ చూపుకు తట్టుకోలేక పోయింది. ఈ సారి అలా చూశావంటే ఆ కళ్ళు పెరికేస్తాను అంటూ ఆమె కర్కశంగా కంఠం చించుకుంది. మాధవి మాటాడలేదు. తిరిగి ఆమె. తల్లి వేపు చూడ లేదు

ఈ లోగా ఆ తండ్రి లతకు ఓ సంబంధం కుదిర్చి తెచ్చాడు. అయినా ఆ యింట్లో ఎవ్వరి మొగాల్లోనూ సంతోషం లేదు. ఆ ఇంటినిండా భయం మృత్యుధూళిలా ఆవరించి వుంది. పెళ్ళెంత త్వరలో అయిపోతే అంతమంచిదని దగ్గరలో ముహూర్తం నిర్ణయించారు.

మాధవి బూజులు దులిపింది. సున్నం వేస్తే ఆ ఇంటి నంతటినీ కడిగింది. ముగ్గులు పెట్టింది. గుమ్మాలకు బొట్లుపెట్టింది. అన్ని పనులూ ఆమె ఒక్కతే చేసింది. కాని ఆమెను నోరారా ఎవ్వరూ పలుకరించలేదు.

పెళ్ళి దగ్గరపడిం దనగా బండెడు చాకిరీ మాధవి తలపై పడింది. ఆమె కిక్కురుమనలేదు. నేను చేయలేను అనలేదు. పాపము జాలి మాధవిని పెనవేసుకొని కావుకుంది. మాధవి గుండె ఏ క్షణానైనా బ్రద్దలైపోడానికి సిద్ధంగా వుంది.

ఆ ముహూర్తం రానే వచ్చింది. ఆ రాత్రే పెళ్ళి. ఇంటినిండా బంధువులు తిరుగుతున్నారు. కాని ఆ సంతోషం లేదు. అందరూ మాధవిని ఎరుగుదురు. కాని ఒక్కరూ మాధవిని పలుకరించరు. ఆమెకు సరియైన చీర లేదు. ఆమె సిగలో ఓ పూవు లేదు. పిచ్చిగా మొగాన యింత కుంకుమరేఖ మాత్రం ఉంది.

మాధవి చూస్తోంది. మాధవి అందరినీ తెలుసుకుంటోంది. జీవితమే మాధవిలో నిలిచి అర్థమై ఊరుకుంది! మాధవి కన్నులలో ఏమీ లేదు. మాధవి గుండెలలో ధ్వని లేదు!

అదేమిటో ఆ ఇంటిని భయం ముంచెత్తుతోంది తిరిగి పెళ్ళికొడుకు పారిపోతాడేమోనని ఆ తండ్రి గుండె విహ్వలంగా కొట్టుకుంది. ఆ తల్లి మాధవిని మనసులో తిట్టుకుంటూ భయాన్ని కళ్ళల్లో నింపుకొని నిలిచి ఉంది. లత కళ్ళల్లో నీరు ఉబికింది. మాధవి ఆ ఇంటిలోని భయంలా నిలిచి ఉంది. ఆమె ఎక్కడ నిలిచి ఉన్నా భయానికి రూపంలా కనిపిస్తోంది

మాధవి దొడ్డిలోనికి పోయి ఓ మూల దీనంగా కూర్చుంది. తరుక్కుపోతున్న

గుండెలను ఓ చేత్తో పుచ్చుకొని కూర్చుంది కాళ్ళమీద తలపెట్టి వెక్కి వెక్కి ఏడ్చింది "భగవంతుడా ఈ పెళ్ళి సుఖంగా జరిగిపోయేటట్టు చేయి భగవంతుడా. అతను ఎక్కడికీ పారిపోకుండా చేయి తండ్రీ అని దేవుణ్ణి మనసారా ప్రార్థించింది పెళ్ళి అయిపోయిందన్న మాట వినగానే అక్కడ నుంచే చెల్లిని దీవించింది. పెళ్ళి అయిపోయినా ఆ ఇంటిని ఇంకా భయం విడచిపెట్టలేదు. పెళ్ళికొడుకును అందరూ వేయి కళ్ళతో కనిపెడుతూనే ఉన్నారు. ఎందుకైనా మంచిదని ఆ మరునాడే ఆ ముహూర్తం నిర్ణయం చేశారు.

ఆ గదిలో భర్తముందు లత నిలిచింది.

ఆ ప్రక్క గదిలో మాధవి ముందు లీలగా ఆమె భర్త నిలచాడు. మాధవి బరువుగా నిట్టూర్చింది. నేను కృంగిపోయాను. కృశించిపోయాను. అంటూ వలవల ఏడ్చింది. సమస్త ప్రకృతీ ఆమెను ఓదార్చింది.

"మాధవీ....మాధవీ నీ ప్రేమ అమరము. నీవు ప్రేమజ్యోతివి" అని ఆమెలో ఎవ్వరో అంటున్నారు. మాధవి ఆ మాధుర్యాన్ని అనుభవించలేక పోయింది. గాలి మాధవి చుట్టూ మెలికలు తిరిగింది పాప మామెను తల్లి ప్రేమించింది. తండ్రి ప్రేమించాడు. గాని చెల్లెలి పెళ్ళి విషయం వచ్చేసరికి వాళ్ళలో ఆ ప్రేమ మాయమైపోయింది. తన కిక పెళ్ళి కాదేమో అని లత కూడ ఆమెకు దూరమై పోయింది. ఇహ మాధవికి ఆ ఇంటిలో ఏమి మిగిలింది? అంతా శూన్యమే మిగిలింది. శూన్యంలో ఆమె ఊపిరి సలపక గిల గిల కొట్టుకుంటుంది. అప్పుడే గాలి ఆ ప్రక్క గదిలోంచి రాలేక రాలేక వచ్చింది.

చుక్కలన్నీ, మాధవి మొగం చూడలేక మబ్బు చేతులతో కళ్ళు మూసుకున్నాయి. చెట్ల ఆకులు కదలక మెదలక గుండె ఆగిపోయినట్టు స్తంభించి పోయి ఉన్నాయి.

అప్పుడే ఆ మాటలు....

"చూడు లతా.... ఓ జ్యోతిష్కుడు చెప్పిన మాట మీద, మీ అక్కను రక్షించా అని ఆ రోజున పారిపోయిన మీ బావను నేనే.... మీ అక్కను నేను కలిస్తే ఆమె చనిపోతుందని ఆ జ్యోతిష్కుడు చెప్పడంతో నేను భయపడి ఆమెను బ్రతికించాలనే ఉద్దేశ్యంతో పారిపోయాను. కొన్నాళ్ళు చూసి నేను తిరిగి రాలేదని ఆమె కెలాగూ వివాహం చేస్తారు కదా అని ఆశించాను కాని నా ఆశ ముక్కలై పోయింది. చెప్పు లతా ఆమె ఎలా చనిపోయిందో చెప్పు.... ఆమె చనిపోయిందని చెప్పేవాళ్ళే కాని ఆమె ఎలా ఎప్పుడు చనిపోయిందీ ఎవ్వరూ చెప్పడంలేదు ఆమె పడిన మరణ వ్యధ విని పించు లతా .... బాధతో తపించిపోయే ఈ గుండె రెండు కన్నీటి బొట్లైనా రాలుస్తూంది. నీకు వివాహం జరగడంలేదని విని నా పాపానికి ప్రాయశ్చిత్తంగా నా మౌఢ్యానికి సరికి పోరేసే గుండెగా నిన్ను పొందాను. ఈ బాధతో ఇన్నాళ్ళూ కృశించి పోయిన నేను, మీరెవ్వరూ పోల్చడానికి వీలులేని విధంగా ఉన్న నేను. మీ మాధవక్కను తలచుకోడానికి అర్హుణ్ణే లతా....ఒక్కసారి ఆమె ఎలా చనిపోయిందీ చెప్పు లతా ..."

లత నోటివెంట మాట పెగిల రాలేదు. ఆమె కన్నులలో నీళ్ళు నిలిచాయి. మెల్లగా, ఏదో చెప్పబోయింది. భయం ఉప్పెనలా ముంచుకొచ్చింది. తడబడింది, తొట్రుపడింది అతను "ఏం చెప్పవేం...." అన్నాడు.

ఆమె గుండె నిబ్బరం చేసుకుంది. రాయి చేసుకుంది. అతని కళ్ళల్లోకి చూడకుండా "మామూలుగానే చని పోయిందండీ...." అంది.

అంతే....

అవతలి గదిలో ప్రాణవాయువు ఇక్క-

# భోగి మంటలు

భోగినాడు
యోగిలా కూర్చున్నారేమిటని
అడిగింది నా శ్రీమతి
అప్పుడే గుర్తు వచ్చింది సంక్రాంతి
ఏడాది కొక్కదినం
ఏమిటీ మీ మౌనం
పిల్లలున్న యింటిలో
పిండివంటల మాటేమిటి?
అయ్యో! నా మతిమండ
అలా కూర్చున్నారేమిటి?
పెద్దబ్బాయి! నాన్న - నువ్వు
వెళ్ళండర్రా అంగడికి
చీటీమీద రాశాను
నేటికొక్కవలసినవన్నీ
కాస్తా కల్తీలేకుండా చూడండి
మాకిది మామూలేలెండి
ఆమె నా అర్థాంగలక్ష్మి
వచ్చిందేమో హాస్యలక్ష్మి
భోగినాడంతటా లేచినవి
భోగిమంటలు
భోగియంటే ఏమిటో తెలియని
నాలో మంటలు మంటలు
చిక్కని పాలు
ఎక్కడ దొరుకుతాయి
క్షీరసాగరంలోనా!
కల్తీలేని తాజాసరకులు
కలికానికైనా లభించునా భారతదేశాన!
నాకానికి చేరిన ధరలు
నా ఖాళీపర్సును చూసి నవ్వుతున్నవి
భోగవంతుల మందిరాల్లో లేచిన
భోగిమంటలు నాగుండెలనిండా
మండిస్తున్నవి
నా కాంతామణికింకా తెలియదు
కన్నీళ్ళు రెండు విధాలని
మా యింటావిడకు తెలియదు
భోగి
మంటలూ రెండు రకాలని
నా అంతరంగంలో భోగిమంటలు
మండుతున్నాయని
నా అర్థాంగికి తెలియదు కాబట్టే
అడుగుతున్నది నన్ను
భోగినాడు
యోగిలా కూర్చున్నారేమిటని.

— తిరునగరి

---

సారి గాజు చిట్లినట్లు చిట్లింది. యుగ యుగాల అన్యాయం బాధ. వేదన — "అమ్మా..." అంది.

"ఏమిటి ఏమిటి" అంటూ అతను లతతో కలిసి ఆ గదిలోనికి వచ్చాడు.

కొన వూపిరితో వున్న మాధవి అతనికి చేతులెత్తి నమస్కరించింది. "మా చెల్లిని సుఖంగా చూడండి." అంటూ యింకా ఏమో అంటూనే వున్నదె లేదో ఆమె అసువులు అనంత చైతన్యంతో లీనమై పోయాయి

గాలి దేవుని కనులలో నీరు ఉబికింది నేల నాలుగు చెరగులా ఈ వార్త గుండెలా కొట్టుకుంది మనసు మనసు కలిసిన చోట ఈ జాతి గాధ బెంగగా ఉండి పోయింది.

★